విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
22-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 142

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## మేడారంలో జాతర సందడి

- భారీగా తరలి వస్తున్న భక్త జనం
- ఘనంగా మండమెలిగె పండగ నిర్వహణ
- గద్దెల వద్ద పూజులరు ప్రత్యేక పూజలు

2లో

## ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

అమెరికాలో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించాం

గ్రీస్ లాండ్‌పై వెనకడుగు లేదన్న ట్రంప్

# రెండో రోజు రూ.23 వేల కోట్లు




## టాటా ఛైర్మన్‌తో సిఎం రేవంత్ భేటీ

- స్టేడియా అభివృద్ధికి సహకరించాలని వినతి
- దావోస్‌లో పలు సంస్థలతో సీఎం రేవంత్ బృందం భేటీలు
- రూ.12,500 కోట్ల పెట్టుబడికి రష్మి గ్రూప్ ఎంవోయూ
- 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు
- క్లీన్ ఎనర్జీలో 'న్యూక్లర్ ప్రొడక్ట్స్' రూ.6 వేల కోట్ల పెట్టుబడులు
- ప్రపంచంలోనే తొలి 'బ్యూటీ టెక్ జీసీసీ'ని ఏర్పాటు చేయనున్న లోరియల్

డక్టైల్ ఐరన్ (డీఐ) పైపుల తయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్, తెలంగాణలో స్టీల్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. రూ.12,500 కోట్ల పెట్టుబడికి సంబంధించి అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 12 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న 'వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) 2026'సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్'ప్రతినిధి బృందం రష్మి గ్రూప్‌తో భేటీ అయ్యింది. తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే అవసరమైన బొగ్గు సరఫరా లింకేజీ సహా ఇతర సహకారం అందిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు.

## ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ జోరు

మూడు పార్టీల్లోనూ పెరిగిన ఆశావహులు

సమాచర సేకరణతో వడపోతలో పార్టీలు

**నిజామాబాద్,(ప్రభాత సూర్య):** ఉమ్మడిజిల్లాలో మున్సిపల్ ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. నిజామాబాద్ కార్పోరేషన్‌తో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లో

2లో



## కుక్కల గురించి కాదు... భర్తలను చంపుతున్న వారి సంగతేంటి

రేణూదేశాయ్‌కు విహెచ్ చురకలు

**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** రేణు దేశాయ్.. అమల లాంటి వాళ్ళు కుక్కలను చంపొద్దని అంటున్నారని..

## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

- బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం
- అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం
- ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

2లో




## ముందుచూపుతో ప్రణాళికాబద్ధ పనితీరు

ఆశావాద జీవితంతో అడుగులు వేస్తున్నా

కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతా

దావోస్‌లో అంతర్జాతీయ మీడియాతో చంద్రబాబు



**దావోస్,(ప్రభాత సూర్య):** భారీ లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి కోసం నిరంతరం పనిచేయడం తనకు అలవాటు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తాను ఆశావాదినని అంటూ.. ముందు చూపుతో వ్యవహరించి.. వినూత్నంగా ఆలోచించి.. చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతానని ఉద్ఘాటించారు. దావోస్‌లో మూడో రోజు చంద్రబాబు పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి విషయంలో జరుగుతున్న పరిణామాలను, ప్రభుత్వ పాలసీలను మీడియా ప్రతినిధులకు వివరించారు. మాది పరిశ్రమల ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఈజ్ ఆఫ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులిస్తున్నాం. పరిశ్రమలకు ప్రోత్సాహకాలిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నాం.

2లో



2లో

## ఒకేరోజు ముగ్గురు రైతుల ఆత్మహత్య

తెలంగాణ దుర్భర పరిస్థితులకు నిదర్శనం

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

రైతులకు 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా డిమాండ్

**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** తెలంగాణలో ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత ఆందోళనకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్యరాష్ట్రంనాటి సంక్షోభ పరిస్థితులు తెలంగాణవ్యాప్తంగా నెలకొని ఉన్నాయనడానికి వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ఘటనలే నిదర్శనమని అన్నారు.

## రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా చేసే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది

సంపదను సృష్టించి రాష్ట్ర ప్రజలకు సమానంగా పంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

గతంలో పాలన అంటే ఎండా పెడా దోచుకోవడం పంచుకోవడం

ధర్మపురి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ధర్మపురి లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శ్రీకారం




8లో

## మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

ఎవరు కోరినా మద్దతు ఇస్తాం

ఫోన్ ట్యాపింగ్ తుదిదశకు చేరుతుందన్న నమ్మకం లేదు

మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని.. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు.

2లో



## కుక్కల గురించి కాదు... భర్తలను చంపుతున్న వారి సంగతేంటి

మూగ జీవుల గురించి బాగానే మాట్లాడుతున్నారు.. భర్తలను చంపుతున్న భార్యల సంఖ్య పెరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు అన్నారు. ఒకప్పుడు భర్త కోసం సతిసావిత్రి యముడితో పోరాడింది.. నేడు భర్తలను భార్య.. భార్యలను భర్తలు చంపుకునేది పెరిగిందన్నారు. ఇలా చేస్తుకుంటూపోతే పిల్లల సంగతి ఏంటి..? అని ప్రశ్నించారు. తాజాగా బుధవారం మీడియాతో మాట్లాడిన వీహెచ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ అంశాలపై విద్యావంతులు.. మేధావులు ఆలోచించాలని సూచించారు. ఈ తరహా హత్యలను ఆపేందుకు ప్రయత్నం చేయాలన్నారు. మహిళా సంఘాలు కూడా సమావేశాలు పెట్టి ఆలోచించాలని సూచించారు.ఇదిలా ఉండగా.. జంతు ప్రేమికురాలిగా, సామాజిక అంశాలపై స్పందించే వ్యక్తిగా గుర్తింపు పొందిన సినీ నటి రేణు దేశాయ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె ఏకంగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునే సవాల్ చేస్తూ, వీధి కుక్కల హత్యలపై తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తూ వాటిని చంపాలని చూస్తున్న వారికి 'పిచ్చి పట్టింది' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై రేణు దేశాయ్ కఠినంగా స్పందించారు. 'మొత్తం న్యాయం అనేది ఒక జోక్ అయిపోయింది. దానికి నేనే సాక్ష్యం' అంటూ ఆమె తీవ్రమైన విమర్శలు చేశారు. ఈ తీర్పు ఇచ్చిన జడ్జికి కుక్కల మీద ఏదైనా వ్యక్తిగత ద్వేషం ఉండి ఉండవచ్చని, ఇది మానవత్వంతో ఇచ్చిన తీర్పు కాదని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై తాజాగా వీహెచ్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# రెండో రోజు రూ.23 వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

చర్చల అనంతరం ఎంవోయూ కుదిరింది. గ్రీన్ మాన్యుఫాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యంపై కూడా రష్మి గ్రూప్ చర్చించింది. ఈ భేటీలో సంస్థ ప్రమోటర్ సజ్జన్‌కుమార్ పట్వారి, డైరెక్టర్ సంజీబ్‌కుమార్ పట్వారి పాల్గొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన కొనసాగుతోంది. బుధవా రం ఆయన టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను సీఎం కోరారు. విజన్-2047 లక్ష్యాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూల విధానాలను వివరించారు. హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మూసీ నది పునరుజ్జీవంలో భాగస్వామ్యానికి, రాష్ట్రంలో హోటళ్లు, రిసార్ట్స్ ఏర్పాటుపై చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు. రాష్ట్రంలో కొత్త మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఇదిలావుంటే ప్రపంచంలో అతిపెద్ద బీరు తయారీ సంస్థగా పేరుగాంచిన ఏబీ ఇన్‌బెవ్ , తెలంగాణలో ఇప్పటికే ఉన్న తన తయారీ యూనిట్‌ను విస్తరించేందుకు భారీగా పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 50కుపైగా దేశాల్లో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.ప్రపంచ ఆర్థిక వేదికసదస్సులో భాగంగా దావోస్‌లో.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఏబీ ఇన్‌బెవ్ చీఫ్ లీగల్ అండ్ కార్పొరేట్ అ÷ర్స్ ఆఫీసర్ జాన్ బ్లడ్తో సమావేశమయ్యారు. తెలంగాణలో ప్రస్తుతం రెండు తయారీ యూనిట్లు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్, సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తోంది. రాష్ట్రానికి కొత్త పెట్టుబడి లభించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఆదాయ వృద్ధి, సామర్థ్య నిర్మాణమే కీలకమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విధాన స్థిరత్వం, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార సౌలభ్యంతో తెలంగాణలో పెట్టుబడిదారుల్లో దీర్ఘకాలికంగా విశ్వాసం పెరుగుతోందని తెలిపారు.


## ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ జోరు




పట్టుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. మూడు ప్రధాన పార్టీలు ఎవరికి వారు కసరత్తు మొదలు పెట్టారు. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగానే ఉన్నారు. ఎవరికి వారు తమ ప్రయత్నాల్లో ఉన్నారు. అధజకార కాంగ్రెస్ పార్టీలో పోటీ పెరగింది. మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌గా మంత్రి ఉత్తమ్ నియామకం కావడంతో ఇప్పుడు నేతలంతా ఆయనను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. ఈ మేరకు కొందరు నేతలు హైదరాబాద్‌కు కూడా క్యూ కట్టారని సమాచారం. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటే విజయం సాధించవచ్చన్న అంచనాతో ముఖ్య నేతలు కసరత్తు చేస్తున్నారు. టికెట్ల కోసం ఆశావహులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. నగర పాలక సంస్థ పరిధిలో 600లకు పైగా దరఖాస్తులు రాగా, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల నుంచి 400లకు పైగా అందాయి. ప్రతి డివిజన్, వార్డు నుంచి ముగ్గురు పేర్లను బీజేపీ హైకమాండ్‌కు పంపడానికి సర్వే చేపట్టారు. గెలిచే సీట్లను అంచనా వేస్తూ మజ్లిస్ అభ్యర్థులను రెడీ చేస్తున్నది. బీఆర్ఎస్ పట్టణ మీటింగ్‌లతో కేడర్‌లో కదలిక తేవడానికి ప్రయత్నిస్తున్నది. మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి ప్రధానంగా పార్టీ కేడర్‌ను ఉత్సాహ పరుస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఒకటి రెండు రోజుల్లో విడుదలయ్యే సూచనల నేపథ్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆశావహులు భారీగా దరఖాస్తులు సమర్పించారు. నగరంలోని 60 డివిజన్లు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లోని 86 వార్డుల్లో ప్రతి వార్డుకు పదికి మించి దరఖాస్తులు వచ్చాయి. ప్రతి డివిజన్, వార్డు నుంచి ముగ్గురు అభ్యర్థుల పేర్లను హైకమాండ్‌కు పంపనున్నారు. పార్లమెంట్ సెగ్మెంట్ ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తో చర్చించేందుకు జిల్లా కాంగ్రెస్ నేతలు హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. నగర పాలక సంస్థపై దృష్టి సారించిన బీజేపీ ఆశావహుల నుంచి 500లకు పైగా అప్లికేషన్లు స్వీకరించింది. ఇన్‌చార్జిలుగా వచ్చిన ప్రభాకర్, కాంతారావు పక్రియను పర్యవేక్షించారు.

## ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

**దావోస్, (ప్రభాత సూర్య):** ఐరోపా దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐరోపా కూటమి సరైన దిశలో వెళ్లడం లేదని విమర్శించారు. పెద్దఎత్తున వచ్చే వలసలపై ఇక్కడ నియంత్రణ లేదన్నారు. స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొని ప్రసంగించిన ఆయన.. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో అద్భుతంగా దూసుకెళ్తుందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేశామని, ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ఎంతో మంది మిత్రులు, కొందరు శత్రువులకు శుభాకాంక్షలు. నన్ను ఎన్నుకున్నందుకు అమెరికా ప్రజలు సంతోషంగా ఉన్నారు. రెండేళ్ల క్రితం మాది నిర్జీవ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు మళ్లీ సజీవంగా మారింది. ఐరోపాలో కొన్ని ప్రాంతాలకు ఇంకా గుర్తింపు లేదు. ఈ ఖండం అంటే నాకు చాలా ఇష్టం. కానీ, అది సరైన దిశలో వెళ్లడం లేదు. గతంలో జరిగిన నష్టాలను పునరుద్ధరించుకునేందుకు విదేశాలపై సుంకాలు పెంచుతున్నాం. ఇప్పటికే చాలా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం అని వివరించారు. అమెరికా వృద్ధిపథంలో దూసుకెళ్తోంది. ఎంతో కాలం వెనెజువెలా కూడా అద్భుతంగా ఉండేది. కానీ, సొంత విధానాలతో వాళ్లకు వాళ్లే నాశనం చేసుకున్నారు. దాడి తర్వాత మాతో డీల్ కుదుర్చుకున్నారు. విండ్‌మిల్స్‌ను తయారు చేసి ఐరోపాకు అమ్ముతున్న చైనా భారీగా లాభాలు పొందుతోంది. పక్షులకు హాని



కలిగించే, ప్రకృతిని నాశనం చేసే వాటిని తెలివితక్కువ వారే కొంటారు. ఎనర్జీతో నగదు సంపాదించుకోవాలి కానీ కోల్పోకూడదు అని ట్రంప్ హితవు పలికారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సామ్రాజ్యవాద ధోరణిని కొనసాగిస్తున్నారు. ఇటీవలే వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి.. అక్కడి ప్రభుత్వాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకున్న ట్రంప్.. ఈసారి దావోస్ సదస్సులో గ్రీన్‌లాండ్‌ను హస్తగతం చేసుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ నేతల ముందే తాము మంచుముక్కను మాత్రమే అడుగుతున్నామని, అది కూడా గ్రీన్‌లాండ్‌కు రక్షణకోసమేనని ఆయన అన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక సదస్సు సాక్షిగా 'భారత్, పాకిస్థాన్ యుద్ధాన్ని నేనే ఆపాను' అని ట్రంప్ పాత పాటే మళ్లీ పాడారు. ఈ ప్రపంచంలో గ్రీన్‌లాండ్‌ను సురక్షితంగా చూసుకోగల దేశం అమెరికా మాత్రమే. వ్యూహాత్మక స్థావరమైన ఈ దేశాన్ని మేము కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. మా ప్రతిపాదనకు అవును, కాదు అని ఎంతమంది చెబుతారు.

## మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కవిత మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు మద్దతు కోరినా ఇస్తామని కవిత తెలిపారు. అవసరమైన చోట తనతో పాటు జాగృతి నేతలు ప్రచారం చేస్తారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుదిదశకు చేరుతుందనే నమ్మకం తనకు లేదన్నారు. తనలాంటి బాధితులకు న్యాయం జరిగే అవకాశం లేదని చెప్పారు. కావాలనే హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇచ్చి డైవర్షన్ చేస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుంపు మేస్త్రీ, గుంట నక్క కలిసే ఉన్నారంటూ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఎందుకు విచారణ చేపట్టారని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇప్పట్లో తుది దశకు చేరుతుందని తాను అనుకోవడంలేదని ఆమె చెప్పారు. విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందని భావించటంలేదని కవిత అన్నారు. పొలిటికల్ పవర్ బలహీన వర్గాలకు వచ్చినప్పుడే ఆ సమాజం బాగుపడుతుందన్నారు. చాలామంది ఎన్నికల్లో పోటీచేస్తామని అడుగుతున్నారని.. కానీ జాగృతి పూర్తిస్థాయి రాజకీయ పార్టీ కాలేదని వెల్లడించారు. యువత, మహిళలు ఎక్కడ పోటీచేసినా జాగృతి మద్దతిస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు బీసీలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళుతోందని విమర్శించారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. పీవీ.నరసింహారావు పేరు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని కూడా కవిత కోరారు.కొత్త జిల్లాల ఏర్పాటుతో ఉద్యోగులు, యువతకు నష్టం జరిగిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్‌గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందని తెలిపారు. జాగృతి తరఫున అధ్యయనం చేస్తున్నామని.. జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామని తెలిపారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి పక్రియ పూర్తవుతుందో లేదో చూడాలని కవిత అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద కూడా అడ్డంకులు సృష్టించే అవకాశం లేకపోలేదని తెలిపారు.

## మేడారంలో జాతర సందడి

**ములుగు, (ప్రభాత సూర్య):** మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల మండ మెలిగే పండుగను పూజారులు - అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారంఉదయాన్నే మేడారం సమ్మక్క దేవత పూజరులు సిద్దబోయిన, కొక్కెర, మ్లలెల, వంశీయులు, నె రాలమ్మ పూజారులు కాక వంశీయులు వారి వారి ఇళ్లను శుభ్రం చేసుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో సహా పవిత్ర స్నానాలు చేశారు. సమ్మక్క పూజారులు మేడారం గుడికి సారల మ్మపూజారులు కన్నెపెల్లి గుడికి వెళ్లి గుడులను పవిత్ర గోదావరి జలంతో శుద్ధి చేశారు. అనంతరం సమ్మక్క పూజారి ఆయన సిద్ధబో యిన నితిన్, సారలమ్మ పూజారి అయిన కాక సారయ్య ఇండ్ల వద్ద డోలు వాయిద్యాల నడుమ మామిడాకు తోరణాలను కట్టారు. అక్కడినుం డి పూజారులు ఆడపడుచులు (ఆడబిడ్డలు) పూజా సామగ్రితో మంగళ హారతులతో ఆయా గుడులకు చేరుకున్నారు. ఆడబిడ్డలు అడవి నుంచి తెచ్చిన పుట్ట మన్నుతో గుడులను అలికి ముగ్గులు వేశారు. అనంతరం పూజారులు డోలు వాయిద్యాల నడుమ బొడ్రాయి, ముత్యా లమ్మ, భూలక్ష్మి, మహాలక్ష్మి లకు నూతన వస్త్రా లు పెట్టి పసుపు కుంకుమ పెట్టి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అక్కడ నుంచి నేరుగా ఆలయం ముందు బురికా స్తంభాలతో తోరణా నికి చీడపీడలు రాకుండా కోడిపిల్ల, సొరకాయ, మిరపకాయ, మామిడి, వేప మండలు కట్టి తోరణం కట్టారు. అనంతరం గ్రామ పొలిమే రలల్లో బూరిక చెట్లతో తోరణాలు కట్టారు. సాయంత్రం డోలు వాయిద్యాల నడుమ గద్దెల వద్దకు చేరుకొని రహస్య పూజలు చేశారు. దీంతో మహాజాతరకు అంతా సిద్ధమ ని పూజారులు తెలిపారు. ఇదిలావుంటే గత వారం రోజులుగా భక్తుల పెద్ద ఎత్తున పోటెత్తారు. భారీగా తరలి వస్తున్నారు. దీంతో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## ముందుచూపుతో ప్రణాళికాబద్ధ పనితీరు

అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైంలో మానిటర్ చేస్తున్నాం. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించగలిగాం. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయి. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఏపీలో ఉత్పత్తికి అడుగులు వేస్తున్నాం. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయి. 30 ఏళ్ల కిందటే దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయి. ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నాం. అవే రాష్ట్రంలోని యువతకు అవకాశాలు కల్పించాయి. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఏపీలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది నా ఆలోచన. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, ఆలోచనలను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. ఆ స్థాయిలోనే పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుకుంటోంది. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత్‌కు లేదు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారత్ అదనపు బలం' అని చంద్రబాబు అన్నారు.

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్య):** సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయని ÷ర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి అక్రమాలపై సీబీఐదర్యాప్తు జరగాలి. రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది. సింగరేణి మైనింగ్కు ముందుకు వస్తే, చెయ్యలేమని ప్రైవేట్ కు కట్టబెట్టారు. సంస్థని బెదిరించి లేఖ రాయించారు. ఈ వివాదంలోకి నన్ను కూడా లాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది.. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు.

# ఒకేరోజు ముగ్గురు రైతుల ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఆదిలాబాద్, మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ముగ్గురు రైతుల నిండు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న పాపం ముమ్మాటికీ ఈ చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని మండిపడ్డారు. భూపాలపల్లిలో కోడెల సదానందం, మెదక్ లో దేవ్ సోత్ సర్వేశ్, ఆదిలాబాద్ లో జాదవ్ అంకుష్ కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ముగ్గురు రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం కావడం, రేవంత్ సర్కారు మోసాలను, అబద్ధపు హామీల పేరిట చేసిన తీరని ద్రోహాన్ని అడుగడుగునా ఎత్తిచూపుతోందని అన్నారు. రుణమాఫీ పేరిట చేసిన నయవంచనకు తోడు, పెట్టుబడి సాయానికి పాతరేయడం, చివరికి యూరియాను కూడా ఎగ్గొట్టి దిగుబడిని దెబ్బతీయడంతో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్నదాత పరిస్థితి అనాథలా మారిందని అన్నారు. కేవలం రెండేళ్ల కాలంలోనే దాదాపు 900 మంది రైతులు గుండెపగిలి బలవన్మరణాలకు పాల్పడినా ఈ సన్నాసి సర్కారుకు ఇప్పటికీ సోయి రాలేదని కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్లు ధైర్యంగా బతికిన రైతు కుటుంబాల్లో ఇవాళ మోగుతున్న ఈ మరణమృదంగానికి రేవంత్ సర్కారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అన్నదాతలారా.. దయచేసి ధైర్యం కోల్పోకండి. మరో మూడేళ్లు ఓపిక పట్టండని సూచించారు. ఈ వ్యవసాయ వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని, రైతు ద్రోహి రేవంత్ ను గద్దెదించుదామని.. మన తెలంగాణలో వ్యవసాయరంగానికి మళ్లీ మంచిరోజులు తెచ్చుకుందామని అన్నారు. వివరాల్లోకి వెళితే.. అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద ఘటనలు జయశంకర్ భూపాలపల్లి, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన కోడెల సదానందం (42) పోతులవాయి శివారులో తనకున్న 4 ఎకరాల్లో పత్తి పంట సాగుచేశాడు. పెట్టుబడుల కోసం తెచ్చిన రూ.2 లక్షలకుపైగా అప్పు అలాగే ఉండిపోయింది. అప్పులు తీర్చేమార్గం లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య రమ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బతుకమ్మతండాకు చెందిన రైతు దేవ్‌సోత్ సర్వేశ్ (57) తనకున్న ఎకరం ఐదు గుంటల పొలంలో బోరు వేశాడు. ఇల్లు కట్టి, ఇద్దరు కుమారుల పెండ్లి చేయడానికి రూ.8 లక్షల వరకు అప్పు చేశాడు. అప్పులు ఎక్కువయ్యే సరికి వాటిని ఎలా తీర్చాలో తెలియక మానసికంగా కుంగిపోయాడు. ఈ క్రమంలో ఈనెల 11న పెద్దకొడుకు అనిల్‌కు ఫోన్‌చేసి గడ్డిందు తాగినట్టు చెప్పాడు.

# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి కదులుతున్న పల్లెలు

## బెల్ట్ షాపు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడానికి ర్యాలీలు

## చాటుమాటుగా కిరాణా షాపుల్లో మద్యం అమ్ముతున్న వాళ్లకి యూత్ కౌన్సిలింగ్

## మద్యం నియంత్రణ దిశగా మునుగోడులో మారుతున్న ముఖచిత్రం







**గట్టుప్పల్, జనవరి 21(ప్రభాత సూర్య):** మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణపై మద్యం షాపుల సమయపాలన పై వెనక్కి తగ్గేదే లేదని తమ వద్దకు వచ్చిన మద్యం వ్యాపారులకు తేల్చి చెప్పిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్పందన వస్తుంది... ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం ఎందుకని పొద్దంతా మీరు తాగిన తర్వాతే ప్రజలకు తాపించడని మద్యం వ్యాపారులను ఉద్దేశించి అన్న మాటలకు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, చదువుకున్న మేధావులు, సామాజిక అనుభవజ్ఞులు శబాష్ అంటున్నారు.. రాజగోపాల్ రెడ్డి మద్యం విషయంలో మాట్లాడే మాటలు అక్షర సత్యాలని మద్యం మహమ్మారి వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయాని, గ్రామాలలో యుక్త వయసులోనే మహిళలు విదవలు గా మారుతున్నారని సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని చెబుతున్నారు... 2018లో తాను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యుడి గా గెలిచిన తర్వాత గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలిస్తానని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు..గెలవగానే బెల్ట్ షాపులను నిర్మూలించాలని పిలుపునిచ్చారు..ఆ పిలుపు అందుకున్న కొన్ని గ్రామ పంచాయతీలు గ్రామ సభ తీర్మానం చేసి బెల్ట్ షాపులను నిర్మూలించాయి.. బెల్టు షాపులను నిర్మూలించిన గ్రామాలకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున ఐదు లక్షల ఆర్థిక సహాయం కూడా చేశారు.. కానీ రాష్ట్రంలో టిఆరచవతీతీచస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలన అనేది సక్సెస్ కాలేదు... తిరిగి 2023లో గెలిచిన తర్వాత మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపుల నిర్మూలన లేకుండా చేశారు.. అక్కడితో ఆగకుండా నూతన మద్యం పాలసీ రాగానే మునుగోడు నియోజకవర్గంలో వైన్ షాపులు దక్కించుకునే వాళ్లకు పలు సూచనలు చేశారు ఆ సూచనల ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంటకు మాత్రమే వైన్ షాపులు తెరవాలని, సాయంత్రం 6 గంటల తరవాతే పర్మిట్ రూములను ప్రారంభించాలని ఆదేశించారు... ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మునుగోడులో మద్యం నియంత్రణ మద్యం షాపుల సమయపాలన కొనసాగుతోంది..

అయితే ఇటీవల కొందరు మద్యం షాపుల యజమానులు సమయపాలనలో కొద్దిగా మార్పులు తీసుకురావాలని కోరడానికి రావడంతో మద్యం షాపుల సమయపాలనలో ఎటువంటి మార్పు ఉండదని మద్యం వ్యాపారులకు తెగేసి చెప్పారు.. తాము ఎన్నుకున్న తమ నాయకుడు ప్రజల ఆరోగ్యం పట్ల కమిట్మెంట్తో పని చేస్తున్న విధానాన్ని చూసి ఆయన సంకల్పానికి అనుగుణంగా మునుగోడు నియోజకవర్గం లోని గ్రామాలలో చాటుమాటుగా బెల్ట్ షాపులను నిర్వహించొద్దని ర్యాలీలు నిర్వహిస్తున్నారు.. గట్టుప్పల్ మండలం వెల్మకన్నే గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించద్దని ర్యాలీ తీస్తూ ప్రతి ఒక్క కిరాణా షాప్ యజమాని దగ్గరికి వెళ్లి రాజగోపాల్ రెడ్డి సంకల్పానికి మద్దతుగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో చాటుమాటుగా మద్యం అమ్మకాలు జరిపితే ఊరుకోమని కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ప్రకృతికి అనుగుణంగా మనిషి జీవన విధానం కొనసాగుతోంది సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు మనిషి కష్టపడి పని చేయాలని ప్రకృతి నేర్పింది.. ఎన్నో వేల తరాలు ఆ ప్రకృతి నియమాలకు కట్టుబడే జీవనాన్ని కొనసాగిస్తూ తరువాతి తరానికి ఆ జీవన విధానాన్ని అందించారు... కానీ ప్రకృతి విధానానికి విరుద్ధంగా సూర్యోదయం నుంచి తాగడం మొదలుపెడుతున్నారు పనిచేసుకొని పైసలు సంపాదిస్తూ భార్య పిల్లల్ని సాకాల్సిన సమయాన్ని తాగుడుకు కేటాయిస్తూ బానిసలుగా మారి కుటుంబాలను ఆర్థికంగా ఆరోగ్యంగా దెబ్బ తీసుకుంటున్నారు.. సూర్యోదయం నుండి తాగే విధానానికి స్వస్తి పలికి ప్రజలు పొద్దంతా పనిచేసుకున్న తర్వాతే తాగుడు గురించి ఆలోచించాలనే సంకల్పంతోనే మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ మద్యం షాపుల సమయాలలో మార్పు విధానాన్ని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీసుకొచ్చారు.. తాను తాగుడుకు వ్యతిరేకం కాదని పొద్దస్తమానం పనిచేయకుండా అతిగా తాగే విధానానికి మాత్రమే వ్యతిరేకమని ఎన్నో వేదికల మీద స్పష్టం చేశారు..ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం మంచిదికాదని వైన్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు..అక్కడితో ఆగకుండా మొదట మనం పాటిస్తేనే ప్రజలు పాటిస్తారని తనతో పాటు తిరిగే తన అనుచరులకు అభిమానులను కూడా పగటిపూట మద్యం సేవించొద్దని హుకుం జారీ చేయడంతో నాయకులు అభిమానులు కూడా పగటి పూట మద్యం తీసుకొనే విధానానికి స్వస్తి పలికారు...

# ఫోన్ చేస్తే ఇంటికే పోలీస్

- బాధితుల ఇంటివద్ద నుండే ఎఫ్.ఐ.ఆర్ నమోదు.
- బాధితులు పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.
- మహిళా పిర్యాదులపై వెంటనే బాధితుల వద్దకు మహిళా పోలీస్ సిబ్బంది వస్తారు.
- రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు నూతన కార్యాచరణను జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తాం.
- ఎస్సి, ఎస్టీ లకు, మహిళలకు, బాలలకు, దివ్యాంగులకు, భయాందోళనలతో ఉన్న వారికి ఎంతో ఉపయోగం.
- ఈ రకమైన పోలీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.
- ఎస్పి కె.నరసింహ



**సూర్యాపేట/ ప్రభాత సూర్య :** ఫోన్ చేస్తే ఇంటికే పోలీసులు వచ్చి పిర్యాదులు స్వీకరించి కేసులు నందు చేసి భరోసా కల్పించడం కోసం సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుంది, పోలీస్ స్టేషన్ కు రాలేని ప్రత్యేక పరిస్థితుల్లో, ఇబ్బందుల్లో ఉన్న బాధితుల నుండి సమాచారం అందుకున్న వెంటనే బాధితుల వద్దకు వెళ్ళి పిర్యాదు స్వీకరించి అక్కడి నుండే కేసు నమోదు చేసి బరోసా కల్పించాలని, పోలీసు సేవల్లో పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అమలులోకి తెచ్చిన నూతన ప్రణాళిక కార్యాచరణను రాష్ట్ర డిజిపి గారి ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పి నరసింహ తెలిపినారు. ఈ ప్రణాళిక ప్రకారం ముఖ్యంగా శారీరక దాడులు గురైయ్యే వారికి, ఎస్సి ఎస్టీ వర్గాల ప్రజలకు, బాలలకు, ర్యాగింగ్ కు గురయ్యే విద్యార్థులకు, వేధింపులకు గురయ్యే మహిళలకు, బాలలకు ఎంతో సహాయపడనుంది అన్నారు. దీని ప్రకారం అన్ని పోలీసు స్టేషన్ల సిబ్బందికి, అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది అని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది అన్నారు, ఇకపై పోలీస్ స్టేషన్?కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితులు తమ ఇంటి వద్ద నుంచే ఫిర్యాదు చేసుకునే అవకాశం కల్పిస్తోంది, ఈ ప్రణాళిక మేరకు పోలీస్ స్టేషన్కు రాలేని పరిస్థితుల్లో ఉన్నవారి ఇంటికే పోలీసులు వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తానని తెలిపినారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు లేదా భద్రతా కారణాల వల్ల బయటకు రాలేని బాధితులకు ఈరకమైన సేవలు ఉపయోగపడతాయని అన్నారు. ఫోన్ కాల్?, ఆన్?లైన్ అభ్యర్థన లేదా ఇతర మార్గాల ద్వారా సమాచారం అందగానే సంబంధిత పోలీస్ సిబ్బంది బాధితుల నివాసానికి చేరుకుని ఫిర్యాదు నమోదు చేస్తామని తెలిపినారు. ఈ విధానం ద్వారా ఫిర్యాదుల నమోదు ప్రక్రియ మరింత వేగవంతమవడంతో పాటు పోలీస్ వ్యవస్థపై ప్రజల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా శారీరక దాడులు, అట్రాసిటీ నిరోధక చట్టం కేసులు, బాల్య వివాహాలు, ర్యాగింగ్ నిరోధక చట్టం, మైనర్ వేదింపులు, గృహహింస వంటి కేసుల్లో బాధితులకు ఇది ఎంతో సహాయపడనుంది అన్నారు.

# ఆధిపత్య రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని నార్కెట్ పల్లి ఎస్ఐ కి వినతి పత్రం

## నార్కట్పల్లి నూతన ఎస్సై విష్ణు కి సన్మానం

## గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పాలి: పల్లగొర్ల మోదీరాందేవ్



**నార్కెట్ పల్లి, జనవరి 21( ప్రభాత సూర్య):** జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పి పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని నార్కట్పల్లికి నూతనంగా వచ్చిన ఎస్ఐ విష్ణు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తదనంతరం వారిని సన్మానించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఎడ్ల మహాలింగం,రమేష్ చారి, వారు మాట్లాడుతూ , జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ ఎలక్షన్లు శాంతియుతంగా, న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం. కాబట్టి, గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరడం జరిగింది

పోలీస్ పికెట్ల ఏర్పాటు: జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ సంబంధిత ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి. ఇవి 24 గంటల పాటు పనిచేసేలా చూడాలి.

**ప్రజల భయాందోళన నివారణకై:** గ్రామాలలో ప్రజలు భయం లేకుండా, సజావుగా ఎలక్షన్లలో పాల్గొనేలా ప్యాట్రోలింగ్ పెంచి అన్ని చర్యలు తీసుకోవాలి.

**కుల, రాజకీయ ఆధిపత్య నియంత్రణ:** గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున, వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలి.

**స్వేచ్ఛా ఓటు హక్కు:** ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలి. ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలి నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మందు, డబ్బు పంపిణీ నివారణ ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మందు, డబ్బు పంచే చర్యలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. సమాచారం తెలిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై దాడులు జరగకుండ అడ్డుకోవాలి. జిల్లా ఎస్పీ ని కోరడం జరిగింది.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బీసీ సంఘం నాయకులు రమేష్ చారి, సూరయ్య,మణిల్, తదితరులు పాల్గొన్నారు

# ఐద్వా 14వ జాతీయ మహాసభ

## 25న హైదరాబాద్ లో బహిరంగ సభకు ఇంటికో మహిళ కదలి రావాలి

## ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపు



**భువనగిరి, జనవరి 21( ప్రభాత సూర్య ):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా 25 వ తేదీన హైదరాబాద్ లోని బస్సు భవన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ఇంటికో మహిళ తరలి రావాలని ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని వడపర్తి గ్రామంలో ఐద్వా మహాసభల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసిన అనంతరం నాగమణి మాట్లాడుతూ మహిళల హక్కుల రక్షణ , సంక్షేమం , భద్రత , గౌరవం కోసం ఐద్వా నిరంతరం మిలిటెంట్ పోరాటాలను నడిపిందని అన్నారు. పసిపిల్లల నుండి వృద్ధుల వరకు మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, వేధింపులపై రాజీ లేకుండా పోరాడు తుందని తెలిపారు. ప్రభుత్వాలు మహిళలను రెండవ పౌరురాలిగా చూస్తున్న పరిస్థితిని తీవ్రంగా ఖండిస్తున్నామని స్త్రీ, పురుషులు సమానులే కానీ పాలక వర్గాలు మత భావాలను రెచ్చగొట్టి మహిళలను వంటింటికే పరిమితం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా 33% రిజర్వేషన్ పార్లమెంటు ဖ అసెంబ్లీలలో అమలు చేయాలని, మహిళలకు పని ప్రదేశాలలో భద్రత కల్పించాలని, మహిళలు, బాలికలకు పౌష్టికాహారం ဖ ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలని, లింగవివక్ష నిర్మూలనకు ప్రభుత్వాలు చట్టసభల్లో పురోగతి చూపాలి డిమాండ్ చేసినారు. వీటి సాధన కోసం మహాసభల్లో చర్చించి ఉద్యమాలు రూపొందించడానికి మహాసభ వేదిక కాబోతుందని తెలిపారు. మహిళల శక్తి ప్రభుత్వాలకు తెలియజేయడానికి 25వ తేదీన నిర్వహిస్తున్న బహిరంగ సభకు వేలాదిగా మహిళలు తరలివచ్చి ఐక్యతను ప్రదర్శించాలని నాగమణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉడుత అండమ్మ , భానుప్రియ , బొబ్బిలి స్వాతి, అనిత , తుమ్మల సత్యలక్ష్మి , జూపల్లి మాధవి , శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్ష జీవితం: ట్రాఫిక్ సిఐ విజయమోహన్

**చౌటుప్పల్.జనవరి 21. ప్రభాత సూర్య:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అరైవ్.. అలైవ్ - 2026 కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మండలం పంతంగి వద్ద రోడ్డు భద్రత, హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై సీఐ విజయ మోహన్ వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల వాహనదారులు తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని వారికి సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు తప్పక సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగంగా, మద్యం సేవించి,వాహనం నడిపేటప్పుడు మొబైల్ లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, అతివేగం,అజాగ్రత్త, వాహన నిర్వహణ లోపం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.






## గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ నల్గొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**వేములపల్లి జనవరి 21 ప్రభాత సూర్య న్యూస్ :** నూతనంగా ఎన్నికైన నల్గొండ జిల్లా గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు నల్గొండ జిల్లా పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ జీవి రమేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి గోపాల మిత్రుల యొక్క సమస్యలను చర్చించడం జరిగింది. పశుసంవర్ధక శాఖ లో భాగమైన పశుగణాభివృద్ధి సంస్థ లో గోపాల మిత్రులుగా అనునిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ కృత్రిమ గర్భధారణ సేవలు అందించే వారు మంగళవారం రోజున జిల్లా కేంద్రంలో పశుగణాభివృద్ధి ఆఫీసులో 55 మంది సభ్యులు పాల్గొని ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులు కావటి యాదయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూక మల్లేష్ యాదవ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేరుకు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మేడి నర్సింహా,బోర వెంకన్న ,జిల్లా కోశాధికారి యరోళ్ళ సురేష్, జిల్లా ప్రచార కార్యదర్శి కోరెపాక వెంకటయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు యల్లంల శంభులింగం యాదవ్ , జిల్లా సలహాదారులు జే యాదగిరి, కె జగత్ , జిల్లా సహాయ కార్యదర్శి కదిరె జానయ్య,గాలి లింగారెడ్డి,కమిటీ సభ్యులు జెల్లాల రవి,పి నాగేష్, బొడ్డుపల్లి నర్సింహా,సాలి కట్టి రమేష్,వి బాలాజీ లను ఏకగ్రీవంగా గోపాల మిత్రులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చిరుమర్తి వెంకన్న, నామ భీక్ష్మం భాస్కర్, వెంకటేశ్వర్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గోపాల మిత్రులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన పరిష్కారం చేయడానికి ముందు ఉంటామని తెలియజేశారు.

## పశువులు మనకు అసలైన సంపద

**పశుప్రదర్శన ప్రారంభించిన మాజీ ఎంపి.. రావులచంద్రశేఖర్ రెడ్డి**





**ప్రభాత సూర్య ప్రతినిధి వనపర్తి:** పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామస్తుల ఆద్వర్యంలో శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర ఎద్దుల బండలాగుడు పోటీలు పశుప్రదర్శన మైదానంలో హోరాహోరీగా సాగుతున్నాయి. సందర్భంగా మూడు రోజులుగా కొనసాగుతున్న అంతరాష్ట ఒంగోలు జాతి పశు ప్రదర్శన మరియు బండలాగుడు పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తరపున శుభాకాంక్షలు తెలిపుతూ వ్యవసాయ రంగం మక్కువతో పశుపోషణ చేస్తూ పంచప్రాణాలుగా రైతులు తమ ఎద్దులను చూసుకుంటారని వాటికి బండలాగుడులో ప్రావీణ్యం కల్పించి సంస్కృతి సాంప్రదాయాలకు కృషి చేస్తారని కొనియాడారు ఈ క్రీడలు ప్రజల్లో ఐక్యతను పెంచి స్నేహపూర్వకంగా సోదరభావంతో మెలిగే విధంగా చేస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరం బండలాగుడు పోటీలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని సహకరిస్తానని ప్రతి సంవత్సరం తన మాతృమూర్తి రావుల పద్మమ్మ పేరిట బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు. పోటీలను నిర్వహించిన గ్రామస్తులు రామన్ గౌడ్ రామకృష్ణ, మోహన్, కృష్ణారెడ్డి శంకరయ్య, నాగిరెడ్డి,కృష్ణయ్య,నాగరాములు, అంజిలను అభినందించి సన్మానించారు. నందిమల్లఅశోక్,వనం.రాములు,కర్రీస్వామి, రాజశేఖర్,దిలీప్ రెడ్డి. పెద్దింటి.వెంకటేష్, ఎద్దుల.సాయికుమార్, ఆనంద్, గోపిబాబు, వడ్డే.రమేష్, ముద్దుసార్,యాదయ్యసాగర్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రవీణ్ రావు జన్మదిన వేడుకలు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి21:** హత్నూర మండలం వడ్డేపల్లి లో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు దండు ప్రవీణ్ రావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించి కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ గోవర్ధన్ రావు, చంద్ర శేఖర్ రావు, లక్ష్మణ్ చారి, మహేష్ యాదవ్, రియాజుద్దీన్, ప్రశాంత్,సురేష్ గౌడ్ పులి,సింహం,తదితరులు పాల్గొన్నారు.







# చదువే మనిషికి నిజమైన సంపద

**పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ .. ఏదునూరి కళ్యాణి వెంకటేష్ కు అభినందనలు**

**భువనగిరి, జనవరి 21(ప్రభాత సూర్య):** చదువే మనిషికి నిజమైన సంపదని, చదువు వల్ల పొందిన జ్ఞానం, విచక్షణ, వివేకము, వినయము, సంస్కారము సమాజంలో గౌరవంగా జీవించడానికి ఉపయోగప డుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది డా" బొల్లెపల్లి కుమార్ తెలియజేశారు. పేద పిల్లలు తమ చదువుకు ఉపయోగపడే నోటుబుక్కును ఉచితంగా అందించిన అనాజిపురం గ్రామ పంచాయతీ రెండో వార్డు మెంబర్ ఏదునూరి కళ్యాణి వెంకటేష్ కు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నామని వారు తెలిపినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏదునూరి కళ్యాణి వెంకటేష్ 1000 నోట్ బుక్స్ పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సింహ, కుమారులు పాల్గొని మాట్లాడుతూ చదువు అనేది సమాజంలో ఆర్థిక భద్రత నిచ్చి తద్వారా సమాజంలో గౌరవాన్ని ఇస్తుందని అన్నారు. చదువు ప్రశ్నించే తత్వాన్ని నేర్పుతుందని, మూఢనమ్మకాలను, అందవిశ్వాసాలను పోగొట్టి విజ్ఞానంవైపు నడిపిస్తుందని అన్నారు. విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని అన్నారు. చదువు అనేది నేడు సమాజంలో పేదలకు అందని సరుకుగా మారుతున్నదని ఇలాంటి పరిస్థితులలో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, సమాజంలో ఉన్న అనేక సామాజిక విజ్ఞానాన్ని ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే అందుతుందని అందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి ప్రభుత్వ విద్యను, పాఠశాలలను కాపాడుకోవాలని సూచించారు. పేద పిల్లల చదువుకు కీలకంగా ఉపయోగపడే నోటు బుక్స్ ను ఏదునూరు కళ్యాణి వెంకటేష్ ఉచితంగా అందించడం గొప్ప పరిణామమని వీరిని ఆదర్శం తీసుకొని గ్రామంలో ఇంకా అనేకమంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చేయూతని వ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్ , ఉప సర్పంచ్ వెలిశాల మురళి, పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతి, వార్డ్ మెంబెర్స్ ఎదునూరి కళ్యాణి, బొల్లేపల్లి అశోక్, కడారి భరత్, నీలం వెంకటేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవర్ధన్ రెడ్డి, ఎం. సుధా,సిపీఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేశం, మాజీ పాల సంఘము చైర్మన్ ఎదునూరి మల్లేశం, మాజీ నీటి సంఘము చైర్మన్ గూనుగుంట్ల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబెర్స్ గోగు శ్రీనివాస్, పిట్టల వెంకటేశం, గ్రామ పెద్దలు, యువకులు నోముల వెంకట స్వామి, ఆకుల బిక్షపతి, ఎండీ ఇన్ షాబోద్దీన్, రఫీక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణిలో వినతులు స్వీకరణ

**తొలి రోజు 140 మంది రాక**



**వినతులు స్వీకరించిన కలెక్టర్ ఆదర్శ సురభి వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వారంతా శారీరక, మానసిక వైకల్యంతో బాధపడుతున్నారు. వ్యక్తిగత సమస్యలను విన్నవించేందుకు... ప్రభుత్వపరంగా సాయం పొందేందుకు జిల్లా ఉన్నతాధికారులకు వినతులు అందజేస్తున్నారు. కానీ అందరితో పాటు అర్జీలు ఇవ్వడం వల్ల ఒక్కోసారి వీరి సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం.. దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహించాలని భావించింది. జనవరి 21 బుధవారం రోజు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వనపర్తి జిల్లా కేంద్రం లో ప్రతి సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి నిర్వహిస్తున్న సంగతి తెలిసేందే. ప్రజావాణికి దివ్యాంగులు వచ్చి అందజేసే వినతులపై పలు సందర్భాల్లో అధికారులు స్పందిస్తున్నారు. ఇందులో కొందరివే సమస్యలు పరిష్కారం కావడంతో మిగతావారు మళ్లీమళ్లీ వస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం వారికోసం ఒకరోజు ప్రజావాణి నిర్వహించాలని నిర్ణయించారు. దివ్యాంగుల సమస్యలు దరఖాస్తు రూపములో ఇచ్చుకోడానికి జనవరి 21న ప్రత్యేక ప్రజావాణి నిర్వహించనున్నట్లు వనపర్తి జిల్లాలోని దివ్యాంగులకు సమాచారం ఇచ్చారు. దీనికి అనుగుణ ంగా బుధవారం జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారుల సమక్షంలో ఐ.డి.ఓ.సి సమావేశ హాల్ లో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దివ్యాంగుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. దివ్యాంగులు ఇచ్చిన ఫిర్యాదుల్లో సదరం సర్టిఫికెట్లు, పింఛన్లు, మూడు చక్రాల వాహనాలు, ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, ఉపాధి తదితర మంజూరు చేయాల్సిందిగా కోరుతూ 140 మంది దివ్యాంగులు దరఖాస్తులు చేసుకున్నారు. అనంత రం పట్టణంలోని బాలసదనం కు పి.డి. డీఆర్డీఓ ఉమాదే వి తన స్వంత డబ్బుతో ఎలక్ట్రిక్ గ్రైండర్ ను కొని ఇవ్వగా అది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా సంక్షేమ అధికారి అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం పై సమాఖ్య అధ్యక్షుడు మీసాల మోహన్, దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు దివ్యాంగుల సమస్యల పట్ల ఇంతగా శ్రద్ధ ఏ కలెక్టర్ చూపించలేదని, వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తున్నందుకు ఈరోజు చాలా సంతోషకరంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, పి.డి. డీఆర్డీఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నాలుగో వార్డ్ లో ఎల్ఈడి లైట్ల ఏర్పాటు

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.. వార్డు మెంబర్ సూరపల్లి వెంకటేష్**



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 21(ప్రభాత సూర్య):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ ఎల్ ఈ డి లైట్లులు నాలుగో వార్డులో వీధి వీధి గుండా పర్యటిస్తూ ప్రతి ఒక్క స్తంభానికి దగ్గరుండి వార్డు నెంబర్ సురపల్లి వెంకటేశం పర్యవేక్షిస్తూ ఏర్పాటు చేయిస్తున్నారు. లైట్ల ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, సూరపల్లి వెంకటేశం కి గ్రామ ప్రజలు, కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## యు ఎఫ్ జె సక్సెస్ మీట్ లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు, తల్లిదండ్రులకు సన్మానం – డైరెక్టర్ వి. ప్రశాంత్ రెడ్డి



నల్గొండ పట్టణం మిర్యాలగూడ రోడ్ రాంనగర్ పార్క్ ఎదురుగా ఉన్న కాలనీ లో బుధవారం యు ఎఫ్ జె కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వి. ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు, వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేసి మాట్లాడారు. మా యొక్క కోచింగ్ సెంటర్ యందు 120 మందికి పైగా విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఈ యొక్క ఉద్యోగ సాధనలో ఎంతో క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధత, గ్రౌండ్ ట్రైనింగ్, మరియు స్పెషల్ క్లాసులు, స్టడీ అవర్స్, వారంతర పరీక్షలు చేపడుతూ, నేర్పుతూ వీటివల్ల విద్యార్థులు తక్కువ సమయాల్లోనే తమ లక్ష్యాన్ని చేరుకోగలుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. సరైన ఎంపిక, కోచింగ్ సెంటర్ ఉంటే ఏ లక్ష్యమైన సాధ్యమే అని విద్యార్థులకు సూచించారు. కేవలం పదవ తరగతి విద్యార్హత 18 సంవత్సరాలు వయసు నిండి కేంద్ర ప్రభుత్వంలో త్వరలో రానున్న రోజులలో వేలాది ఉద్యోగాలకు నోటిఫికేషన్ రానున్నాయని ఈ అవకాశం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల యువత యు ఎఫ్ జె కోచింగ్ సెంటర్ నందు శిక్షణ తీసుకొని ఉద్యోగాలు సాధించాలని మరియు సద్వినియోగం చేసుకోగలరని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు సాధించిన వారిలో సందీప్, చందు, రాజేష్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, శశి, జగదీష్, రామ చిన్న, రాజు, కొండల్, హరి, సాయి, కార్తీక్, సాయి, రాజు లు ఉన్నారు యు ఎఫ్ జె సంస్థ అధ్యాపకులు పాముల అశోక్ ముదిరాజ్, కరుణాకర్, చందు, శివ కుమార్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి

## ప్రత్యేక కేసుల్లో ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు




**నల్గొండ ప్రభాత సూర్య:** జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు మరింత కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, కేసుల విచారణలో అధికారుల చొరవ, నేరస్తులకు కోర్టుల ద్వారా శిక్షలు పడేలా చేపడుతున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీస్ శాఖ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ ప్రజల విశ్వాసం పొందేలా పనిచేయాలని సూచించారు. పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వాటి నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. నిఘా వ్యవస్థలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. నేరం చేసినవారికి శిక్ష, నేరం చేయని వారికి రక్షణ అన్న లక్ష్యంతో పోలీస్ శాఖ పని చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ నాణ్యమైన, సత్వర సేవలు అందించాలని అన్నారు. పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణను వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన రోడ్డు భద్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను అప్రమత్తంగా నిర్వహించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే అక్రమ గంజాయి, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తిపరమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమాచారం అందిస్తే, మహిళలు, చిన్నారులు తదితర బాధితులు ఇకపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వారి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకొచ్చిందని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్. బి డిఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్బీ డీఎస్పీ రవి, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వ్యర్థాల నిర్వహణకు ఐటీసీ అవార్డు

**పటాన్చెరు జనవరి 21 ప్రభాత సూర్య:** మండలం లోని వ్యర్థాల నుంచి సంపద (శ్రేయస్సు)ను సృష్టిస్తున్న హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని బుధవారం ఐఐటీ వావ్ (WOW) అవార్డుతో సత్కరించింది. కాగితపు వ్యర్థాల పునర్ వినియోగం, స్థిరమైన ప్రాంగణ పద్ధతులు, గీతం అత్యుత్తమ కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ కు అనుగుణంగా, వనరుల విభజన, పునర్వినియోగంలో రాణించిన పాఠశాలలు, సంస్థలకు హైదరాబాదులోని ఐటీసీ వావ్ ఈ అవార్డులను ప్రదానం చేసింది. బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణను మరింత ముందుకు తీసుకెళ్లడంలో గీతం సిబ్బంది సామూహిక ప్రయత్నాలకు ప్రోత్సహించేందుకు గాను ఇచ్చిన ఈ అవార్డును విద్యార్థి ప్రతినిధులతో కలిసి, గీతం ఆతిథ్య బృందం అందుకుంది. ఈ చొరవలో భాగంగా, గీతం హైదరాబాదు 20,975 కిలోల కాగితపు వ్యర్థాలను ఐటీసీ-వావ్ యొక్క జాతీయ రీసైక్లింగ్ కార్యక్రమానికి అందించింది. దీని ఫలితంగా 2025-26 సంవత్సరంలో నీరు, శక్తి, భూమి గణనీయంగా ఆదా అవడంతో పాటు చెప్పుకోదగ్గ రీతిలో కార్బన్ ఉద్గారాలను కూడా తగ్గించినట్టు ఐటీసీ అందజేసిన ప్రశంసా పత్రంలో పేర్కొంది. ఈ గుర్తింపు, ప్రాంగణంలో స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తున్న ప్రతి విద్యార్థికి, ప్రతి ఒక్క బృంద సభ్యుడికి చెందుతుందని ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు. గీతంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడు, వావ్ వంటి కార్యక్రమాలు అమలుకు మించి ఉమ్మడి సంస్కృతిగా మారతాయన్నారు. రాబోయే సంవత్సరాలలో ఈ చొరవను మరింత ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యంగా అంబిక పేర్కొన్నారు. గీతం హైదరాబాదు విద్యార్థులు, సిబ్బంది చెప్పుకోదగ్గ పరిమాణంలో, ప్రభావం ఆధారిత స్థిరత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా చేయడం ద్వారా పర్యావరణ నిర్వహణ పట్ల తన నిబద్ధతను గీతం చాటుకుంటోంది.

# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం....






**మాచాపూర్ ప్రభాత సూర్య :** వాహనాలను అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయని మాదాపూర్ ఏసిపి శ్రీధర్ అన్నారు. ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగనున్న రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మాదాపూర్ ఏసిపి శ్రీధర్ ఆద్వర్యంలో అరైవ్ అలైవ్ అనే థీమ్తో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీపై మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒకరు పాటించాలని అన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా, అజాగ్రత్తతో నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. నగరంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికి వాహనదారులు నిబంధనలను పాటించడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలు నడిపే సమయంలో వాహనదారులు చేసే తప్పుల వల్ల ఇతరుల కుటుంబాలు రోడ్డు పాలవుతున్నట్లు తెలిపారు. రాంగ్ రూటు వాహనాలను నడపడం మంచిది కాదని, డ్రైవింగ్ చేస్తు మొబైల్ ఫోన్లో మాట్లాడవద్దన్నారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నియమాలను పాటించి బాధ్యతయుతంగా నడుచుకోవాలన్నారు. ప్రతి ఒకరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి ధరించడం అలవాటు చేసుకోవాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు వేగ పరిమితులను పాటించాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడమనేది కేవలం చట్టం కొరకు మాత్రమే కాదని, మన ప్రాణాల రక్షణ కొరకు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ , డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ నాయక్, ట్రాఫిక్ ఎస్సై రాములు, ఎస్సై వినయ్ రావు, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఇంగువ రామకృష్ణ శర్మ ప్రమాణ స్వీకారం

## ముఖ్య అతిథిగా హాజరైన యువ కాంగ్రెస్ నేత తుమ్మల యుగేందర్,కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి





**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రెంట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శాఖ నూతనంగా నియమింపబడిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకార మహోత్సవము అత్యంత రంగ రంగా వైభవంగా భక్త రామదాసు జన్మ క్షేత్రమైన నేలకొండపల్లి లో శ్రీకర గార్డెన్స్ నందు ఏఐబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సాయినాథ్ అధ్యక్షతన బ్రాహ్మణ ప్రముఖులచే పుర ప్రముఖులచే మరి విశేషంగా విశిష్ట అతిధులుగా విచ్చేసిన కేంద్ర మంత్రివ సముద్రాల వేణుగోపాలాచారి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ కందిబండ నరసింహారావు నూతన కార్యదర్శులతో చే ప్రమాణ స్వీకారం నిర్వహించినారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఇంగువ రామకృష్ణ శర్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి పండితారాధ్యుల సతీష్ చంద్ర తదితర కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించినారు. జిల్లా శాఖ కార్యదర్శిల ప్రమాణస్వీకారం నిర్వహించారు. సముద్రాల వేణుగోపాల చారి ఉపన్యాసిస్తూ బ్రాహ్మణ సంక్షేమనకు ఎప్పుడూ తోడై ఉంటానని బ్రాహ్మణ సంక్షేమ లక్ష్యంగా పనిచేయాలని నూతన కార్యదర్శులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ చెర్మన్ గంగు ఉపేంద్ర శర్మ బ్రాహ్మణ బ్రాహ్మణ సంక్షేమాన్ని ఆకాంక్షించారు. అన్నంబట్ల ఫణి కుమార్ శర్మ బ్రాహ్మణ ఐక్యత కొరకు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ యువ నేత తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ బ్రాహ్మణ అభివృద్ధిని కాంక్షిస్తూ మీకు అండదండగా ఉంటానని ఏ కార్యక్రమంలోనైన తోడు గా ఉంటానని నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న కార్యవర్గ అతిధి ప్రముఖులు దుర్గ ఆంజనేయ కుమార్ శర్మ ఇంగువ ఉమా ప్రసాద్ శర్మ వెన్నంపల్లి నిశాంత్ శర్మ లావణ్య చరణ్ నరసింహా మూర్తి తదితర అతిరథ బ్రాహ్మణ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 327 ఐఎన్టీయూసీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**మునుగోడు, జనవరి 21(ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ,డైరీ నీ మునుగోడు సబ్ డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు.. తెలంగాణ ఉద్యోగుల సంఘం 327 జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి , మునుగోడు ఏడిఈ అశోక్ కుమార్, ఏఈ నరేందర్ రెడ్డి , 327 యూనియన్ సెక్షన్ లీడర్ పెరుమాండ్ల నరసింహ , యూనియన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఏడిఈ అశోక్ కుమార్,ఏఈ నరేందర్ రెడ్డి లకు డైరీ అందజేశారు.. విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 యూనియన్ ప్రతి కార్మికునికి అండగా ఉంటుందని అన్నారు..ఈ కార్యక్రమములో నల్లగొండ డివిజన్ జనరల్ సెక్రటరీ పాండు,స్వామి రెడ్డి,అనిల్,బిక్షం,ముత్యం, నాగయ్య,రాజబాబు, సాయిరాం, జోష్న, రాంప్రసాద్ రెడ్డి,సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

## డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షులు



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి దాని స్థానంలో వికసిత భారత్- గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రాం జీ) పేరుతో తీసుకొచ్చిన చట్టం ద్వారా ఉపాధి కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోబుధవారం రోజు వనపర్తి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌక దగ్గర ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాడాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై మాట్లాడుతూ వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలిప్రజలకు ఉపాధి హక్కు, పంచాయతీలకు పాలనా హక్కులు తిరిగి కల్పించాలి.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ గ్రామ పంచాయతీలకు రాజ్యాంగ బద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేసిందిఅని. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (మనీ రేగ) స్థానంలో తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం (వీబీ జీ రామ్ జీ) గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది అని అన్నారు ఈ చట్టం ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకరమైన విధాన మార్పులను పూర్తిగా తిరస్కరిస్తున్నాం అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి జనరల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ బ్రహ్మచారి కదిరే రాములు రామేశ్వర్ రెడ్డి. శంకర్ నాయక్ వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్ రోహిత్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాను అక్షయ్ బి కృష్ణ కోళ్ల వెంకటేష్ ధ్యార పోగు వెంకటేష్, వినోద్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు






# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం....

**మాచాపూర్ ప్రభాత సూర్య :** వాహనాలను అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయని మాదాపూర్ ఏసిపి శ్రీధర్ అన్నారు. ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగనున్న రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మాదాపూర్ ఏసిపి శ్రీధర్ ఆద్వర్యంలో అరైవ్ అలైవ్ అనే థీమ్తో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీపై మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒకరు పాటించాలని అన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా, అజాగ్రత్తతో నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. నగరంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికి వాహనదారులు నిబంధనలను పాటించడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలు నడిపే సమయంలో వాహనదారులు చేసే తప్పుల వల్ల ఇతరుల కుటుంబాలు రోడ్డు పాలవుతున్నట్లు తెలిపారు. రాంగ్ రూటు వాహనాలను నడపడం మంచిది కాదని, డ్రైవింగ్ చేస్తు మొబైల్ ఫోన్లో మాట్లాడవద్దన్నారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నియమాలను పాటించి బాధ్యతయుతంగా నడుచుకోవాలన్నారు. ప్రతి ఒకరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి ధరించడం అలవాటు చేసుకోవాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు వేగ పరిమితులను పాటించాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడమనేది కేవలం చట్టం కొరకు మాత్రమే కాదని, మన ప్రాణాల రక్షణ కొరకు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ , డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ విజయ్ నాయక్, ట్రాఫిక్ ఎస్సై రాములు, ఎస్సై వినయ్ రావు, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

### ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### అడిషనల్ కలెక్టర్ మాధురి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 21 :** భూభారతికి ప్రాధాన్యతనిచ్చి పెండింగ్‌లో ఉన్న అన్ని భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ మాధురి తహసిల్దార్లకు సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లతో భూభారతి దరఖాస్తుల పురోగతి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ఐఆర్)లో భాగంగా చేపట్టిన ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరగకుండా రోజువారీ లక్ష్యాలను నిర్ధారించుకొని పనులు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా క్లియర్ చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై మండలాల వారీగా ప్రతిరోజూ సమీక్షించి నివేదికలు అందించాలని రెవెన్యూ డివిజనల్ అధికారులకు సూచించారు. భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో ప్రక్రియను పూర్తిచేయాలని అన్నారు.అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ఐఆర్ )లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏఈఆర్వో (ఏఈఆర్వో) వారీగా రోజువారీ పురోగతి నివేదికలు సేకరించి క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. ఎలాంటి జాప్యం జరగకుండా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ పాండు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన

### త్రినిటీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు

### రోడ్డు భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ...

### ప్రతి విద్యార్థికి ప్రథమ చికిత్స పై అవగాహన ఉండాలి...

### సీఐ జి.మన్మధ కుమార్

### మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ప్రణీత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి



**చౌటుప్పల్.జనవరి 21. ప్రభాత సూర్య :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుధవారం ఏడు నుండి పదవ తరగతి బాల బాలికలకు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో రోడ్డు భద్రత మసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ సిఐ జి మన్మధ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు ప్రణీత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఎస్సై అజయ్ భార్గవ్ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సీఐ జి.మన్మధ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థినీ విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత లైసెన్స్ పొంది మాత్రమే వాహనం నడపాలని సూచించారు. అప్పటివరకు వాహనం నడపరాదని నడిపిన యెడల వాహన యజమానికి తల్లిదండ్రులకు జరిమానాలతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా 30 సంవత్సరాల లోపు వారితోనే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున విద్యార్థినీ విద్యార్థులు అందరూ తమ తల్లిదండ్రులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాహనాలను ఓవర్ టేక్ చేయవద్దని తెలపాలన్నారు.రోడ్డు సూచికలో చూపించిన విధంగా వాహనాల స్పీడు నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. ఫ్యామిలీతో కలిసి వేడుకలకు వెళ్ళినప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ నివారించేందుకు తమ వంతుగా కృషి చేయాలని అన్నారు.

**రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి: ప్రణీత్ రెడ్డి**

రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రణీత్ రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థికి ప్రథమ చికిత్స పై అవగాహన ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత,గుడ్ సమారిటరిటన్ కు ప్రభుత్వం అందించే ప్రస్తాల గురించి విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేసే లాగా చేయడం పిల్లల బాధ్యతను గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ట్రస్ట్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య,త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు , సమన్వయకర్తలు మాలిక్ ,శివరాణి, శ్రీవాణి, శ్రీదేవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు





### ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

### 44వ జాతీయ రహదారిపై ప్రమాద స్థలాలపై ప్రత్యేక దృష్టి

### పెద్దమందడి, కొత్తకోట, పెబ్బేరు పోలీస్టేషన్ల పరిధిలోని బ్లాక్ స్పాట్ల పరిశీలన

### జాతీయ రహదారిపై సూచిక బోర్డులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** బ్లాక్ స్పాట్ల వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. జాతీయ, రాష్ట్ర హైవేలపై బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ - అలైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి, కొత్తకోట, పెబ్బేరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న 44వ జాతీయ రహదారిపై ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ.జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నాం. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం. ప్రమాద ప్రాంతాల్లో స్పష్టమైన సూచిక బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు అని అన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల భద్రతే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని. ప్రతి ఒక్కరూ 'అరైవ్ అలైవ్' లక్ష్యాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని అధికారులు కోరారు. సమాజంలో భద్రతా సంస్కృతిని పెంపొందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ, వనపర్తి ఆర్టీఓ, సైదులు, కొత్తకోట ఎస్సై, ఆనంద్, పెద్దమందడి ఎస్సై, జలంధర్ రెడ్డి, పెబ్బేర్ ఎస్సై, యుగంధర్ రెడ్డి, అల్లంపూర్ టోల్ ప్లాజ ప్రాజెక్టు అధికారి, ప్రసాద్ రావు, మేనేజర్ బాలచందర్, అడ్డాకల్ టోల్ ప్లాజ మేనేజర్లు, కార్తికేయన్, కిషోర్ రెడ్డి, రఘునందన్ గౌడు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, రోడ్డు రవాణాశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలన్నిటికీ సోషల్ నిజమే అంతిమ పరిష్కారం

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 21:** ప్రజా సమస్యలకు సోషలిజమే అంతిమ పరిష్కారమని సిపియం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. నేడు సంగారెడ్డి కేకే భవన్లో లెనిన్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రష్యా లో పూర్తిస్థాయిలో మార్క్సిస్టు సిద్ధాంతం మొదట అమలు చేసింది లేనినని అన్నారు.సిద్ధాంతం ను ఆచరణలో పెట్టిన గొప్ప తత్వ వేత్త లెనిన్ అన్నారు.మార్క్సిజం అజేయమని అన్నారు. ప్రపంచంలో దోపిడి రాజ్యాలను కూల్చి కార్మిక వర్గ రాజ్యాలు ఏర్పాటు ద్వారానే విముక్తి సాధ్యం అవుతుందని అన్నారు.సోషలిస్టు వ్యవస్థ ను మొట్టమొదట స్థాపించారని అన్నారు. కార్మిక వర్గ నాయకత్వంలోని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రష్యాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రపంచంలోనే మొట్టమొదటిసారి 8 గంటల పని దినాన్ని అమలు చేశారన్నారు.అందరికి విద్యా,వైద్యము,పని హక్కు ప్రాథమిక హక్కులన్నీ కల్పించారని అన్నారు. కార్పొరేట్ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.మాణిక్ జిల్లా కమిటీ సభ్యుడు కృష్ణ నాయకులు వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య.. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**






**చౌటుప్పల్.జనవరి 21. ప్రభాత సూర్య :** రైతులు ప్రభుత్వము అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిలు తెలిపారు.బుధవారం చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద 50 శాతం రాయితీ ద్వారా మంజూరైన యంత్ర పరికరాలను వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని చౌటుప్పల్ మండలానికి సంబంధించి ఎనిమిదిన్నర లక్షల రూపాయల విలువ గల వ్యవసాయ రాయితీ పరికరాలు, నారాయణపూర్ మండలానికి నాలుగున్నర లక్షల రూపాయల విలువగల వ్యవసాయ రాయితీ పనిముట్లను వారి చేతుల మీదుగా లబ్ధి దారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం అందించే పథకాలు వినియోగించుకోవాలని, తద్వారా వ్యవసాయంలో అధిక దిగుబడులను సాధించాలని కోరారు. గతంలో యంత్ర పరికరాలు లేక మనుషుల ద్వారా వ్యవసాయం చేయటం ద్వారా ఎక్కువ పనిభారం పడేదని నేడు ఈ యంత్ర పరికరాల వలన పనిభారం తగ్గుతుందన్నారు. అనంతరం వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా మాట్లాడుతూ... పనిముట్లతో ఆధునిక వ్యవసాయం చేసి ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చు కావున రైతులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పథకాలను ఖచ్చితంగా ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు. అదే విధంగా రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పెరిగి వ్యవసాయం ఎక్కువ అయినది దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వశీ రైతులకు అన్ని పథకాలు అమలులోకి తెస్తుందని తెలిపారు. గతంలో పంట అవశేషాలను వరి పత్తి కంది మొదలగు పంటల అవశేషాలను తగలబెట్టేవారని ఇలా తగలబెట్టడం వల్ల భూసారం తగ్గుతుందని, కావున ఈ ఆధునిక యంత్ర పరికరాలైన (రోటవేటర్,మల్టి క్రాప్ షెడ్డర్)ఉపయోగించి భూమిలో కలియ దున్నటం వలన సేంద్రియ కర్బనం పెరిగి అధిక దిగుబడులు రైతులు పొందవచ్చనీ భువనగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దామెర గ్రామ సర్పంచ్ సాతిరి శ్రీధర్, ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నరసింహ, మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య,చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్,లచ్చమ్మ గూడెం సర్పంచ్ తోటకూర శంకర్, గ్రామాల ఉప సర్పంచ్లు,వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు ,యంత్ర పరికరాల లబ్ధి దారులు ,రైతులు,డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



## అధికారుల సహకారంతో మ్యాన్ హోల్స్ మూతలు ఏర్పాటు చేయించిన గణేష్ ముదిరాజ్..

మియాపూర్ ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ పాత ఉమ్మడి మియాపూర్ డివిజన్ లో పలు సమస్యలను పరిష్కరింప చేస్తున్న బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అధికారుల సహకారంతో హెచ్ ఎం టి నుండి జెపి నగర్ వెళ్ళే దారిలో మ్యాన్ హోల్స్ మూతలు పగిలి పోవడంతో వాహనాల రాకపోకలకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి, మ్యాన్ హోల్స్ మూతలు ఏర్పాటు చేయిస్తున్నాడు.ప్రజలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతోనే ఈ పనులు చేయిస్తున్నట్లు ఆయన తెలిపాడు. అధికారులు సహకారంతో మరిన్ని ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయొచ్చని ఆయన పేర్కొన్నాడు. ఇప్పటి వరకూ అధికారులు బాగా సహకరిస్తున్నారని, కొన్ని సందర్భాల్లో పనులు ఆలస్యం అయినప్పటికీ తమ పార్టీ నాయకుల సహకారంతో సమస్యలు పరిష్కరించుకుంటున్నామని, ఇదే స్ఫూర్తి తో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నాడు.ఈ సందర్భంగా అధికారులకు కృతజ్ఞతలు తెలిపాడు.



## ఖమ్మం లో శ్రీలత ఆప్టికల్స్ రెండోవ బ్రాంచ్ షోరూమ్ ప్రారంభం

**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఖమ్మం నగరంలో జమ్మిబండ సమీపంలో విజయ డయాగ్నటిక్ సెంటర్ ఎదురుగా శ్రీలత ఆప్టికల్స్ రెండో బ్రాంచ్ ను ప్రో. నాగేందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రామ్ నాయక్( ఎంబిబిఎస్,ఓఎస్ ఎం, ఓపిటిహెచ్ ) మరియు డాక్టర్ ఎస్ శరత్ చంద్ర (ఎండీ డి ఎం న్యూరో ఫిజీషియన్) అతిథులుగా విచ్చేసి నూతన ఆప్టికల్స్ అప్టీకల్స్ వ్యాపారం అభివృద్ధి చెందాటమే కాకుండా ఆప్టికల్స్ రంగంలో వెరైటీ డిజైన్లతో కస్టమర్లకు మంచి సేవలు అందించాలని కోరారు.

## వేదాంతు విద్యా సంస్థలను తక్షణమే మూసివేయాలి....

**విద్యార్థి ఐక్య వేదిక తెలంగాణ డిమాండ్....**





**మాదాపూర ప్రభాత సూర్య :** ఒకే భవనంలో అమ్మాయిలను అబ్బాయిలను ఉంచి హస్టల్, కళాశాల నడుపుతున్న వేదాంతు విద్యా సంస్థలను తక్షణమే మూసివేయాలని విద్యార్థి ఐక్య వేదిక తెలంగాణ స్టూడెంట్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఒకే హాస్టల్లో అమ్మాయిలను, అబ్బాయిలను ఉంచి కళాశాల ను నడపడంతో బుధవారం విద్యార్థి ఐక్య వేదిక తెలంగాణ స్టూడెంట్ యూనియన్ నాయకులు వేదాంతు కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కో లివింగ్ తరహ కళాశాలలు నడిపిస్తున్నారని అన్నారు. ఒకే బిల్డింగ్లోని వేరే వేరే ఫ్లోర్లో అమ్మాయిలు, అబ్బాయిలను ఉంచి మరో ఫ్లోర్లో తరగతులను నడిపించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది వరకు వేదాంతు కళాశాలకు వచ్చి ఒకే బిల్డింగ్లో అమ్మాయిలను, అబ్బాయిలను ఉంచడం మంచిది కాదని ఫిర్యాదు చేసినప్పటికి వాటిని పట్టించుకోకుండా కళాశాలను నడిపిస్తున్నారన్నారు. ఫిర్యాదు చేసి మూడు నెలలు గడుస్తున్న యాజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తెలిసి తెలియని టీనేజ్ వయసులో విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థి నాయకులు యాజమాన్యాన్ని నిలదీశారు. ఇటువంటి కళాశాలలపై చర్యలు తీసుకొని వెంటనే మూసివేసేలా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తదితరులు ఉన్నారు.

## గుడిమల్కాపురం ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ విజేతలకు ఘన సన్మానం



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 21(ప్రభాత సూర్య):** గుడిమల్కాపురం ప్రీమియర్ లీగ్ ( జిపిఎల్) సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్లో ఎల్లగిరి, కైతపురం గ్రామపంచాయతీ యూత్ జట్టు విజేతలుగా నిలిచి ప్రథమ బహుమతిని సాధించగా, ఫ్రీ ఫైటర్స్ కోతులాపురం జట్టు ద్వితీయ బహుమతిని గెలుచుకుంది. విజేతలుగా నిలిచిన ఎల్లగిరి & కైతపురం గ్రామపంచాయతీ యూత్ జట్టుకు రూ.30,000/- నగదు బహుమతిని గుడిమల్కాపురం గ్రామ సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల నరసింహ అందజేశారు. అలాగే ద్వితీయ బహుమతి పొందిన ఫ్రీ ఫైటర్స్ కోతులాపురం జట్టుకు రూ.15,000/- నగదు బహుమతిని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ అందజేశారు. ఈ టోర్నమెంట్ను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన దాతలుగా గ్రామ ఉపసర్పంచ్ సైదులు, పీటీఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ తరుణ్, మాజీ సర్పంచ్ మన్నె చిత్ర సేనా రెడ్డి , సిద్ధగోని కరుణరమేష్,బోయ శ్రీరాములు, సయ్యద్ హుస్సేన్ , నాతి నాగరాజు, గాదే శీను, బద్రి నరేష్ తదితరులు తమ విలువైన సహకారం అందించారు.అలాగే ఈ టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లుగా ఉడుగు సందీప్, మన్నె శశిధర్ రెడ్డి, సయ్యద్ సాహెబ్,సాయి వంశీ, లను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో గుడిమల్కాపురం ప్రీమియర్ లీగ్ కీలక పాత్ర పోషించిందని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉడుగు నాగరాజ్, సయ్యద్ పాషా,అనుమల్ల శశిధర్, గాదె వినోద్, అనిమల్ల శీను, మున్నా, విగ్నేష్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రత.. అందరి బాధ్యత : ట్రాఫిక్ డీసీసీ సాయిమనోహార్...




**మాదాపూర్ ప్రభాత సూర్య :** వాహన చోధకులు రహదారి నియమ నిబంధనాలు పాటిస్తూ నిదానమే ప్రధానంగా ముందుకు సాగాలని మాదాపూర్ ట్రాఫీక్ డీసీపీ × సాయిమనోహార్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆరైవ్ ఆలైవ్లో భాగంగా అవుట్రీచ్ కార్యక్రమాన్ని బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఒక క్షణం నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారుతోందన్నారు. వాహన దారులు ఖచ్చితమైన నియమ నిబంధనలు పాటించాలన్నారు. అధిక వేగం, ఒవర్టేకింగ్, డ్రైవ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హెల్మెట్, సీట్బెల్ట్, వాడకం ప్రాణ రక్షణకు కవచం లాంటివని..వీటిని నిర్లక్ష్యం చేయరాదన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను అతిక్రమించకుండా, కుటుంబాల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.రహదారి భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ హన్మంత్రావు, ఏసీపీ చంద్రశేఖర్రెడ్డితో పాటు వివిధ పోలీస్ ట్రాఫీక్ స్టేషన్లకు చెందిన ఇన్ స్పెక్టర్లు శ్రీధర్ కుమార్, ఆంజనేయులు, సురేష్, పవన్, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ మార్కండేశ్వర స్వామి జయంతి....

**ప్రభాత సూర్య చండూర్:** చండూరు మార్కండేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ మార్కండేశ్వర స్వామి జయంతి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో చేయడం జరిగినది పద్మశాలి కుల బాంధవులు అందరూ కూడా పాల్గొన్నారు భజనలు భక్తిశ్రద్ధలతో అందరూ పూజలు చేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ రావిరాల నగేష్, దేవాలయం ట్రస్ట్ కమిటీ చైర్మన్ కోమటి వీరేశం, పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న పద్మశాలి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఏలే చంద్రశేఖర్,, గంజి యాదగిరి, రాపోలు జగదీశ్వర్, గంజి అశోక్, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోండి: సిఐ రాములు: ఎస్సై జగన్







**సంస్థాన్ నారాయణపురం, జనవరి 21(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా నారాయణపురం మండల కేంద్రంలో పోలీసులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రయాణాల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు యంత్రాంగం స్థానికులకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా సిఐ రాములు,ఎస్సై జగన్ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు బాధ్యతగా రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదాల నుండి ప్రాణాపాయం తప్పుతుందని గుర్తుచేశారు. రాంగ్ రూట్ ప్రయాణాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యల వల్ల ఎదుటివారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మన భద్రత మన చేతుల్లోనే ఉందని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# నర్సాపూర్ అటవీ ప్రాంతంలోచెల్లిని ప్రేమించిన యువకుడి పై దాడి

## కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన నర్సాపూర్ పోలీసులు









**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 21:** ప్రేమ వ్యవహారంలో యువకునిపై దాడి చేసిన సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ తూప్రాన్ రహదారిలో అటవీ ప్రాంతంలో జరిగింది నరసాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లక్కి తండా కు చెందిన దేవి సింగ్ 24 ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు కంది మండలం బ్యాతోలుకు చెందిన వాడిత్య సంధ్య 20 గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు ఈ క్రమంలో ప్రేమ వివాహం అమ్మాయి తల్లిదండ్రులకు తెలిసింది 20 జనవరి 2026 నాడు అమ్మాయి సంధ్యతో ఫోన్ చేయించి దేవి సింగ్ ను నర్సాపూర్ బస్టాండ్ కు రమ్మని చెప్పించారు. నరసాపూర్ బస్టాండ్లో దేవి సింగ్ సంధ్య మాట్లాడుతున్న క్రమంలో సంధ్య అన్నలు వడిత్య వెంకటేష్, నరేష్, కార్తీక్, తరుణ్ లు ఎర్టిగా కారులో వచ్చి ఇద్దరిని తీసుకొని నర్సాపూర్ నుండి తూప్రాన్ రోడ్డులో మూడు కిలోమీటర్ల దూరంలో దేవి సింగ్ పై కార్ లో దాడి చేశారు అనంతరం అడవి ప్రాంతంలోకి తీసుకువెళ్లి బట్టలు విప్పి కర్రలతో దాడి చేశారు. దీంతో దేవి సింగ్ స్పృహ కోల్పోయాడు వెంటనే అక్కడి నుండి వెళ్ళిపోయారు దేవి సింగ్ కాసేపటికి తెరుకున్నాక రోడ్డుపైకి వచ్చి ఆటోలో నర్సాపూర్ చేరుకొని హైదరాబాద్ సమీపంలో గల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు దేవి సింగ్ తండ్రి దేవ సోత్ విట్టల్ నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు నలుగురు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు

# రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా చేసే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది




జగిత్యాల: సంపదను సృష్టించి,రాష్ట్ర ప్రజలకు సమానంగా పంచటమే కాంగ్రెస్ ప్రభుత్వ, ప్రజా పాలన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతో పాటుగా శుద్ధ నీటి వ్యవస్థల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. జగిత్యాల జిల్లాలోని పుణ్యక్షేత్రమైన ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి శ్రీకారం చుట్టారు. ముందుగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి రూ.200 కోట్లులిప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి లిరూ.10 కోట్లు, ఎస్టీపీ ప్లాంటు (శుద్ధ త్రాగు నీటి కేంద్రం) నిర్మాణానికి రూ.24.5కోట్లు, ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2 కోట్లు అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తమ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధికి సంకల్పబద్ధంగా పని చేస్తోందన్నారు. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పిల్లలు చదువులో ముందుకు రావాలి, వారికి నాణ్యమైన వసతులు అందాలి అనే భావనతో ఈ కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో పెద్దస్థాయికి ఎదుగుతారని మేము నమ్ముతున్నామన్నారు.అలాగే, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.10 కోట్లు మంజూరు చేశామని, ఈ కళాశాల దశాబ్దాలుగా తాత్కాలిక భవనాల్లో నడుస్తోంది. ఇప్పుడు శాశ్వత భవనం నిర్మాణంతో విద్యార్థులకు ప్రయోగశాలలు, లైబ్రరీ, ఇతర సదుపాయాలు అందుబాటులోకి వస్తాయిని చెప్పారు.త్రాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా రూ.17 కోట్లతో ఎస్టీపీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఆరోగ్యానికి నీరు ఎంత ముఖ్యమో అందరికీ తెలుసునని శుద్ధ నీరు అందితే అనారోగ్య సమస్యలు తగ్గుతాయిన్నారు.ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించామని, అనేక మంది విద్యార్థులు వసతి లేకపోవడం వల్ల చదువు ఆపాల్సి వస్తోందని, ఆ సమస్య ఈక కుండదని, మంచి పఠన వాతావరణం లభిస్తుందన్నారు.వెనుకబడిన వర్గాలు చదువులో, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం చేయాల్సిన పని మేము చేస్తున్నామని, అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు, ప్రజల జీవితాలలో మార్పు రావడం.అన్నారు.జగిత్యాల జిల్లాకు అభివృద్ధి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయిని, వాటిని దశలవారీగా పూర్తి చేస్తున్నామని, మరిన్ని పనులు కూడా త్వరలో ప్రకటిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామన్నారు.ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అని, ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పారదర్శకత, నిబద్ధత,సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు.జగిత్యాల జిల్లాకు విద్య, వైద్యం , సంక్షేమ రంగాల్లో మంచి అవకాశాలు రావడానికి కొత్త ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నాం.




# కాంట్రాక్టర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా సుంకరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా వై. ఓంకార స్వామి

**తుర్కయంజాల్,జనవరి 21, ప్రభాత సూర్య:** ఆదిభట్ల జిహెచ్ఎంసి సర్కిల్ (15) కాంట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని రాగన్నగూడ వార్డు కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుగా విష్ణువర్ధన్ రెడ్డి, వేముల వెంకటయ్య , పట్నం శ్రీశైలం, దుర్గయ్య అధ్యక్షులుగా సుంకరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా వై. ఓంకార స్వామి, ఉపాధ్యక్షులుగా ఓ వెంకటేష్, ఎం శ్రవణ్ నాయక్, ఓ గణేష్, ట్రెజరర్ గా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా వి గిరి నాయక్, ఎం అభిలాష్ యాదవ్, ఆర్. విక్రమ్ నాయక్, వి. సాయిబాబా, ఆర్గనైజర్ సెక్రెటరీగా ఎం చంద్రారెడ్డి, రాజేందర్ నాయక్, ఓ. గణేష్, జి.గిరి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ వి. బాబు, వేముల శ్రీను, రాజ వర్ధన్ రెడ్డి, వాసు తదితరులు ఎన్నికయ్యారు.

# జగిత్యాల జిల్లా కవులకు విజయవాడ లో సన్మానం

జగిత్యాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోని విజయవాడలో జరిగిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరర్ అసోసియేషన్ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకి చెందిన రచయితలను, రచయిత్రిని ఘనంగా సన్మానించి, అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగాజగిత్యాల కు చెందిన రచయిత్రి విజయలక్ష్మి మార, రచయితలు వోదెల గంగాధర్, ఎర్రోజుల రాజమౌళి, సంద రాజేందర్ లను శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు, సి. ఇ. ఓ. కత్తిమండ. ప్రతాప్, పలువురు సాహితీ వేత్తలు సన్మానించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ లో శ్రీ శ్రీ కళావేదిక ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఉన్న కవులు, కళాకారులు దేశ, విదేశాల్లో ఉన్న వారిని గుర్తించి,వారి రచనలను ప్రోత్సహించడం, పాఠకులకు మంచి సాహిత్యాన్ని అందించడమే ముఖ్య ధ్యేయమని తెలిపారు. దీని వల్లనే సాహిత్యం మరింత ముందుకు వెళుతుశీదని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం,కార్యదర్శి ప్రతాప్, పలువురు ప్రముఖులు,పలు రాష్ట్రాల కవులు,రచయితలు సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

# వృద్ధులను వేదిస్తే చట్టపరమైన చర్యలు: సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్.

**జగిత్యాల:** వయోవృద్ధులను వేదిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సేవల ప్రత్యేక సావనీర్ ను, 2026డైరీని అందజేసిన సీనియర్ సిటిజెన్స్ పై జరుగుతున్న వేధింపులను వివరించారు. సి. ఐ. మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులును వేధింపులకు గురి చేసే వారిపై పోలీస్ శాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ తహసీల్దార్ హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, సంయుక్త కార్యదర్శి నాయిని సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో తొలి స్విస్ మాల్

## దావోస్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డితో అవగాహన



దావోస్: ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, స్విట్జర్లాండ్‌లోని వాడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో భారత్–స్విట్జర్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య సహకార పెంపుపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను స్విస్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబాద్‌లో ప్రపంచంలోనే తొలిసారి 'స్విస్ మాల్' ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముఖ్యమంత్రి ప్రతిపాదించగా, స్విస్ బృందం వెంటనే సానుకూలంగా స్పందించింది. ఇద్దరు ముఖ్యమంత్రులు ఫుట్‌బాల్ ఆటగాళ్లే కావడంతో, క్రీడల రంగంలో భాగస్వామ్యంపై కూడా విస్తృతంగా చర్చించారు. క్రీడా శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిలో కలిసి పనిచేయవచ్చని అభిప్రాయపడ్డారు. సంస్కృతి, విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాల్లో.. ముఖ్యంగా హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, క్రీడల విభాగాల్లో.. పరస్పర సహకారానికి అవకాశాలపై లీడర్లు అభిప్రాయాలు పంచుకున్నారు. రిటైల్ , లైఫ్ సైన్సెస్‌లో రంగాల్లో అవకాశాలపై చర్చించారు. మహిళా సాధికారతకు సంబంధించి స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలపై స్విస్ బృందం ఆసక్తి కనబరిచింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.